నవభూమి
హైదరాబాద్
28 ఫిబ్రవరి,2025 శుక్రవారం|పేజీలు:8
www.epaper.navabhoomi.in

# 2,3 రోజుల్లో సహాయక చర్యలు పూర్తి

## మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడి






**హైదరాబాద్, ఫిబ్రవరి 27, నవభూమి ప్రతినిధి-** దేశంలోనీ నిష్ణాతులతో రెండు మూడు రోజుల్లో సహాయక చర్యలు పూర్తి చేపట్టనున్నట్లు, మూడు నెలల్లో తిరిగి సోరంగ పనులు ప్రారంభించనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఎస్ ఎల్ బి సి క్యాంప్ కార్యాలయం దగ్గర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ, మాజీ రాజ్యసభ సభ్యుడు వీహెచ్ హనుమంతరావు,తోకలిసి, పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గురువారం ఉదయం దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ప్లాస్మా కటింగ్ నిష్ణాతుల బృందాన్ని చర్యల్లో భాగం చేసినట్లు సహాయక చర్యలు వేగవంతం అయ్యాయని వివరించారు. రెండు మూడు నెలల్లో ఎస్ఎల్బీసీ సొరంగ పనులను ప్రారంభించడం తన దృఢ సంకల్పం అని వివరించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి. ఎస్.ఎల్.బి.సి టన్నెల్ ప్రమాద ఘటనలో టన్నెల్ లో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం మార్గాన్వేషణను ముమ్మరం చేసినట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. టన్నెల్ లో ఉన్న నీటిని భారీ పంపులతో బయటికి పంపడం, బురదను తీసివేయడం, ద్వారా డిబిఎం ముందుభాగం చెరుకోనున్నట్లు తెలిపారు. డిబిఎం చివరి భాగాలను గ్యాస్ కట్టర్లు, ప్లాస్మా కట్టర్లతో తొలగించనున్నట్లు మంత్రి వివరించారు. రెండు మూడు రోజుల్లో రెస్క్యూ ఆపరేషన్ పూర్తి చేయనున్నట్లు, తిరిగి సోరంగ పనులు రెండు మూడు నెలల్లో ప్రారంభించనున్నట్లు వివరించారు ఆర్మీ ,నేవీ,ఎన్డీఆర్ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్,బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్, ర్యాట్ మైనర్స్, దక్షిణ మధ్య రైల్వే ప్లాస్మా కట్టర్స్, రాబిన్సన్ మైనింగ్ ప్రతినిధులు, మెగా, నవయుగ, కంపెనీల బృందాలు నిరంతరం సమన్వయం తో సహాయక చర్యలు చేపడుతున్నట్లు, టిబియం మిషన్, శిథిలాలను, బురదను సొరంగంలో ప్రమాద స్థలం నుండి బయటికి తేవడం జరుగుతుందని, తెలిపారు. ప్రమాదం జరిగినప్పటి నుండి రాష్ట్ర మంత్రులు నిరంతరం సహాయక చర్యలపై సమీక్షలు నిర్వహిస్తూ సహాయక కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. సహాయక చర్యలకు ఆటంకంగా మారిన బురద నీటిని తొలగించే ప్రక్రియను మరింత స్పీడ్ పెంచారన్నారు. దేశంలోని మైనింగ్ ప్రమాదాలలో నిష్ణాతులైన వారి సేవలను వినియోగించు కుంటూ, వారి సలహాలు సూచనలు తీసు కుంటూ సహాయక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ సహాయక చర్యల్లో దేశంలోని మైనింగ్ రెస్క్యూ సిబ్బంది, ఇండియా బోర్డర్స్ ఆర్గనైజేషన్ సేవలను వినియోగించుకుంటున్నట్లు, తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై రెస్క్యూ టీంలు దృష్టి సారించాయని,సహాయక చర్యల్లో ఎక్కడ రాజీ పడకుండా రాష్ట్ర ప్రభుత్వం రెస్క్యూ టీం లకు వెసులుబాటు కలిపించిందన్నారు ఆర్మీ నేవీ ఎన్డీఆర్ఎఫ్ ఎస్ డి ఆర్ ఎఫ్, సింగరేణి కాలరీస్ అండ్ మైనింగ్ ప్రతినిధుల బృందం, ర్యాట్ మైనర్ సేవలను వినియోగించుకొని పూర్తి ప్రణాళికతో రెండు, మూడు రోజుల్లో సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నట్లు వివరించారు అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వాహణ శాఖా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, నాగర్ కర్నూలు కలెక్టర్ బాధవత్ సంతోష్ జిల్లా, టి.ఎస్. ఎస్. పి.డి. సి.ఎల్. సి.యం. డిముషారాఫ్ అలీ, ఢిల్లీ నుంచి వచ్చిన ఆర్మీ అధికారులు కల్నల్ బ్లాక్ స్మిత్ మెహ్రా, జెపి కంపెనీ ప్రతినిధులు జరుగుతున్న సహాయక చర్యలపై ఉదయం జెపి కంపెనీ బేస్ క్యాంపులో సమీక్ష సమావేశం నిర్వహించారు

# సెంట్రల్ యూనివర్సిటీలో కుప్పకూలిన భవనం

- పడిపోయిన నిర్మాణంలో ఉన్న పరిపాలనా భవనం స్లాబ్
- గాయపడిన కార్మికుడిని ఆసుపత్రికి తరలింపు
- కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 27:** గచ్చిబౌలిలోని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో నిర్మాణంలో ఉన్న భవనం కుప్పకూలింది. పరిపాలన విభాగానికి నూతన భవన నిర్మాణం చేపట్టారు. గురు వారం సాయంత్రం అకస్మాత్తుగా స్లాబ్ కూలిపోవడంతో ఓ కార్మికుడికి గాయాలు అయ్యాయి . సమా చారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ ప్రమాదంలో గాయాల పాలైన కార్మికుడిని అంబులెన్సులో ఆసుపత్రికి తరలించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లనే నిర్మాణంలో ఉన్న భవనం కూలిపోయిందని ఇంజనీరింగ్ నిపుణులు భావిస్తున్నారు. ఈ ప్రమాదానికి కారణమైన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు డిమాండ్ చేశారు.

## చాకలి ఐలమ్మ యూనివర్సిటీకి

# నిధులు సమకూరుస్తాం

- వీరనారీ చాకలి ఐలమ్మ యూనివర్సిటీని దేశంలోనే ఉత్తమ యూనివర్సిటీగా తీర్చిదిద్దుతాం
- యూనివర్సిటీ ప్రాంగణంలో ఉన్న హెరిటేజ్ బిల్డింగ్స్‌ను పరిరక్షించి పునరుద్ధరణ చేస్తాం
- యూనివర్సిటీ నూతన భవన నిర్మాణ ప్రదేశాలు, నమూనాలను పరిశీలించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్, ఫిబ్రవరి 27, నవభూమి ప్రతినిధి-** దేశంలోనే ఉత్తమ యూనివర్సిటీగా వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీని తీర్చిదిద్దడానికి ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అందుకు కావలసిన నిధులను సమకూరుస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. గురువారం వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ (కోటి ఉమెన్స్ కాలేజ్)ని సందర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు యూనివర్సిటీ ప్రాంగణంలో ఉన్న హెరిటేజ్ బిల్డింగ్స్ ను పరిరక్షణ చేయడంతో పాటు పునరుద్ధరణ



చేయడానికి కావలసిన నిధులను ప్రభుత్వం ఇస్తుందని వెల్లడించారు. మహిళా విద్యార్థులకు కావలసిన తరగతి గదులు, ల్యాబ్స్, లైబ్రరీ, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఉండడానికి కావలసిన వసతి గృహాలు, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కార్యాలయం, అతిథి గృహం, ఆడిటోరియం, పరిపాలన విభాగానికి సంబంధించిన భవనాల నిర్మాణాలకు సంబంధించిన ప్రదేశాలను పరిశీలించి, ఇంజనీరింగ్ అధికారులు రూపొందించిన భవన నిర్మాణ నమూనాలను తిలకించారు. ఇటీవల పునరుద్ధరణ చేసిన దర్బార్ మహల్ హెరిటేజ్ బిల్డింగును పరిశీలించారు. దర్బార్ మహల్ పై అంతస్తులో 1779 - 1947 మధ్య, హైదరాబాదులో పనిచేసిన 57 మంది బ్రిటిష్ రెసిడెంట్లకు సంబంధించిన చిత్రపటాలు, వారి పదవీ కాలంలో హైదరాబాద్ నగర రాజకీయ, సాంస్కృతిక, సామాజిక రంగాల్లో చేసిన అభివృద్ధికి సంబంధించి ప్రదర్శించిన చిత్రపటాలను ఆసక్తిగా తిలకించారు. పూర్వపు బ్రిటిష్ రెసిడెన్సి కి సంబంధించిన చరిత్రను విజిటర్ మేనేజర్ సతీష్ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు సమగ్రంగా వివరించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు వీరనారి చాకలి ఐలమ్మ యూనివర్సిటీలో నూతనంగా నిర్వహించే భవనాలకు సంబంధించి రూపొందించిన నమూనాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యాశాఖ అధికారుల సమక్షంలో ఇంజనీరింగ్ అధికారులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు వివరించారు. యూనివర్సిటీ ప్రాంగణంలో ఉన్న గార్డెన్స్ లో పచ్చదనాన్ని మరింత అభివృద్ధి చేయడంతో పాటు అందరిని ఆకట్టుకునే విధంగా మూసిని అనుసంధానం చేయడానికి తయారు చేసిన ప్రతిపాదనలను ఉప ముఖ్యమంత్రి కి చూపించారు. యూనివర్సిటీలో నూతనంగా నిర్మాణం చేసే భవనాలు



రాబోయే తరాలకు వారసత్వ కట్టడాలుగా చరిత్రలో మిగిలిపోయే విధంగా ఉండాలని, ఆ విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రానా, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ దేవసేన, మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ పూజారి గౌతమి, తెలంగాణ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గణపతి రెడ్డి, యూనివర్సిటీ ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ సూర్య ధనుంజయ్, ప్రిన్సిపల్ లోక పావని తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను చెల్లించాలి- మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలి



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 27:(నవభూమి ప్రతినిధి)** ఆస్తిపన్ను వసూల్లో భాగంగా మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో ఆస్తిపన్ను వసూలు పనితీరును పరిశీలించారు .ముఖ్యంగా పెండింగ్ బకాయిలు ఉన్న వారి వద్దకు వెళ్లి, ఆస్తిపన్ను చెల్లించాలని సూచించారు., చెల్లించలేని ఎడల మున్సిపల్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని వివరించారు, అదేవిధంగా అన్ అసెస్మెంట్ అండర్ అసెస్మెంట్ ప్రాపర్టీలు ఏమన్నా ఉంటే వెంటనే గుర్తించి ఆస్తిపను విధించాలని సూచించారు, గృహ యజమానుదారులందరూ ఆస్తి పన్ను చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు, అదేవిధంగా వ్యాపార సముదాయాలు అనగా కిరాణా షాపులు, హెూటల్స్, రెస్టారెంట్లు లకు ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో, మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్, రెవిన్యూ ఆఫీసర్ జి ప్రభాకర్, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు

## శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** హనుమగల్ హయత్ నగర్ పరిధిలో రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో 53 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా కళ్యాణ మహెూత్సవాలు నిర్వహణ చేస్తున్నాము, అదే తరహాలో ఈ సంవత్సరము కూడా నిర్వహించాము 25వ తారీకు ఉదయం 11 గంటలకు స్వామివారి కల్యాణం ఘనంగా నిర్వహించాము ఆలయ అర్చకుడు మఠం శివుడు జనం మంచి శేఖర్ శర్మ తెలియజేశారు ఆలయ చైర్మన్ పిసాటి సత్తిరెడ్డి మాట్లాడుతూ కళ్యాణం అనంతరం ఇక్కడికి విచ్చేసిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించాము సాయంత్రం 6 గంటలకు స్వామివారి ఊరేగింపు భజన జరిపించాము అందరికీ శంకరుడు పార్వతి ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలందరిపై ఉండాలని నేను భావిస్తున్నాను, కళ్యాణం నిర్వహించిన బ్రాహ్మణోత్తరులు పెళ్లి గురించి ఇక్కడికి విచ్చేసిన భక్తులకు సవివరంగా వివరించాడు ఎంతో దూరపు బంధువైన ఎంత ఇబ్బందులు ఉన్నా సమయస్ఫూర్తి లేకపోయినా కలిగించుకొని పెళ్లికి హాజరవుతారు అందుకే పెళ్లి దూరపు బంధువులను కూడా కలుపుతుంది అని వివరించారు ఈ కార్యక్రమంలోఆలయ కమిటీ చైర్మన్ దీపాటి సత్తిరెడ్డి, సెక్రటరీ బండారి స్వామి, జాయింట్ సెక్రెటరీ కొత్తపెల్లి లింగాచారి, వైస్ చైర్మన్ బండారి శ్రీనివాస్, కోశాధికారి కళ్లెం పద్మా రెడ్డి భక్తులు ప్రజలు పాల్గొన్నారు

## కీసర ఉమా మహేశ్వర స్వామిని దర్శించుకున్న బిజెపి నాయకులు రావులో శేషగిరి

**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 27:(నవభూమి ప్రతినిధి)** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కీసరఉమామహేశ్వర స్వామి వారి సన్నిధిలోబిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి కుటుంబ సభ్యులు పాపాని కృష్ణ దంపతులు తదితరులు పాల్గొన్నారు



# సమస్యలపై సమష్టిగా పోరాడాలి

- ❑ సభ్యత్వ నమోదును వేగవంతం చేయండి
- ❑ టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, నవభూమి ప్రతినిధి-** రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) అని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. రాబోయే రోజుల్లో జర్నలిస్టుల సమస్యలపై బలమైన పోరాటాలు నిర్వహించేందుకు ఫెడరేషన్ ను బలోపేతం చేయాలని అన్నారు. గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, గుడిగ రఘు, బండి విజయ్ కుమార్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలు చేసేందుకు ఫెడరేషన్ నాయకత్వం మరింత సిద్ధం కావాలని సూచించారు. జర్నలిస్టుల పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, హక్కులు హరింపబడుతున్నా యని, పాలకులు ఏ ఒక్క సమస్యను పరిష్కరించకుండా దాటవేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలో కొనసాగిన గత ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను పూర్తిగా విస్మరించి తీరని అన్యాయం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులు ఇవ్వలేక పోయిందని, జీవో 239 సమీక్ష పేరుతో కమిటీ వేసి కాలయాపన చేస్తుందని విమర్శించారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, పెన్షన్ స్కీం, హెల్త్ కార్డులు, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీలు, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర డిమాండ్ల సాధనకై ఫెడరేషన్ ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు చేయాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాపితంగా ఫెడరేషన్ సభ్యత్వ నమోదు ప్రక్రియ ప్రారంభమైందని, జర్నలిస్టులంతా సభ్యులుగా చేరాలని ఆయన పిలుపునిచ్చారు. మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలో టీడబ్ల్యూజే ఎఫ్ యూనియన్ ను మరింత బలోపేతం చేయాలని మామిడి సోమయ్య కోరారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు ఉమామహేశ్వర రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మహ్మద్ రఫీ, సీనియర్ నాయకులు యాదగిరి, మెట్టుకాడి ప్రభాకర్, పసుపుల శ్రీనివాస్, సుకుమార్,దిలీప్ కుమార్, మోయిాస్, బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు నిల్-నిర్మాణాలు ఫుల్..!

- ❑ కాప్రా సర్కిల్లో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు..! చోద్యం చూస్తున్న జిహెచ్ఎంసి అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు..!?
- ❑ ఇకనైనా చర్యలు తీసుకుంటారా.. లేదా? అంటూ ప్రశ్నిస్తున్న స్థానిక ప్రజాసంఘాలు
- ❑ ఈ అక్రమ షెడ్పై ఫిబ్రవరి 13న నోటీసులు జారీ చేసినా.. అవేవీ పట్టించుకోకుండా ధిక్కరించి అక్రమ నిర్మాణాలు




**కాప్రా,ఫిబ్రవరి37,(నవభూమి న్యూస్):** కాప్రా సర్కిల్లో అనుమతులు లేకున్నా సరే.. తమకు ఇస్టారీతిగా.. నచ్చినట్టుగా నిర్మాణాలు యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేసుకుంటున్న వైనం.. ఈ అక్రమ షెడ్ పై ఫిబ్రవరి 13న నోటీసులు జారీ చేసినా.. అవేవీ పట్టించుకోకుండా ఎంచక్కా అక్రమ షెడ్ల నిర్మాణాలు చేపట్టడం ఎంతవరకు సమంజసం..? ఇక వివరాల్లోకి వెళితే కాప్రా సర్కిల్ పరిధి చర్లపల్లి లోని బి. యన్.రెడ్డి నగర్, సర్వేనెంబర్ 226,249,ప్లాట్ నెంబర్ 1072 లో ఎలాంటి అనుమతులు లేకున్నా సరే అక్రమ నిర్మాణం కొనసాగుతోంది. గతంలో కూడా కమర్షియల్ షట్టర్లు నిర్మాణం జరగకూడదని నోటీసులు జారీచేసిన అధికారులకు సైతం చెంప పెట్టుగా యదేచ్ఛగా అక్రమ నిర్మాణం కొనసాగుతూనే ఉంది. ఇక ఈ అక్రమ నిర్మాణ దారుడికి ఎలాంటి జంకు, బిడియం ఏమీ లేకుండా నేను ఇంతే అనే రీతిలో అక్రమ నిర్మాణం కొనసాగిస్తూనే ఉన్నాడు. అంటే అవును అధికారులకు అడిగింది ఇచ్చుకున్న ఇక నాకేంటి భయం యధేచ్ఛగా అక్రమ షెడ్లు నిర్మాణాలు చేసుకోవచ్చు అనే రీతిలో తన పని తాను చేసుకుంటూ అక్రమ షెడ్లు నిర్మాణాలకు ఆజ్యం పోస్తున్నడు.. ఈ అక్రమ షెడ్ నిర్మాణ యజమాని.. దీనిపై ఇప్పటికే నోటీసులు జారీ చేసిన దానికి దిక్కులేదు.. ఇక ఏం నోటీసులు జారీ చేస్తారు అంటూ స్థానికులు జిహెచ్ఎంసి అధికారులపై టౌన్ ప్లానింగ్ అధికారిపై అవినీతి ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోకపోతే పై అధికారులకు తెలియజేయాల్సి ఉంటుందని స్థానికులు గంటపదంగా చెబుతున్నారు

# హెచ్‌సిఎల్ టెక్ కొత్త క్యాంపస్ ప్రారంభోత్సవం

- ❑ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, నవభూమి ప్రతినిధి-** హెచ్ సి ఎల్ టెక్ కొత్త క్యాంపస్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పీచ్ స్క్రోలింగ్ పాయింట్స్, హైదరాబాద్ లో హెచ్ సీఎల్ కేఆర్ సీ క్యాంపస్ ను ప్రారంభించడం సంతోషంగా ఉంది. ప్రతిరోజూ మేం బహుళజాతి సంస్థలతో కొత్త అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడమో.. పెద్ద సంస్థలు తెలంగాణకు రావడమో.. గత సంవత్సరం సంతకం చేసిన ఎంఒయుల కొత్త సౌకర్యాలను ప్రారంభించడమో జరుగుతోంది దేశంలోనే తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి కేవలం ఏడాది కాలంలోనే తెలంగాణకు దేశవిదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు వచ్చాయని గర్వంగా చెబుతున్నా ఉద్యోగ కల్పనలో నెంబర్ వన్ గా నిలిచాం.మన దగ్గర అత్యధిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అత్యల్ప ద్రవ్యోల్బణం ఉన్నాయి.తెలంగాణను వన్ ట్రిలియన్ డాలర్ల జీడీపీ రాష్ట్రంగా మారుస్తానని నేను ముందు చెప్పినప్పుడు%ా% అది సాధ్యం కాదని కొందరు అన్నారు. రెండుసార్లు దావోస్ పర్యటనల్లో రూ.41,000 కోట్లు, రూ.1.78 లక్షల కోట్ల ఎంవోయూలపై సంతకాలు చేసుకున్న తరువాత ఇప్పుడు అది సాధ్యమని నమ్ముతున్నారు తెలంగాణ రైజింగ్ ను ఎవరూ ఆపలేరు. మా పోటీ ముంబై, ఢిల్లీ, బెంగళూరు లేదా చెన్నైతో కాదని నేను చెప్పినప్పుడు కొంతమంది అది పెద్ద కలనే అవుతుందన్నారు. మనం ఈవీ అడాప్షన్ లో హైదరాబాద్ ను నంబర్ వన్ గా చేశాక రాష్ట్రాన్ని డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, బయోటెక్నాలజీ, స్కిల్స్, మ్యానుఫ్యాక్చరింగ్, అగ్రి ప్రాసెసింగ్ కు హబ్ గా మారుస్తున్నాం.. ఇప్పుడు హైదరాబాద్ రైజింగ్ ఆగదు అని ప్రజలు అంటున్నారు. నేను మొదట తెలంగాణ రైజింగ్ అని చెప్పినప్పుడు కొందరికి ఖచ్చితంగా తెలియదు. ఇప్పుడు ప్రపంచం మొత్తం అంగీకరిస్తోంది. నేను మొదట హైదరాబాద్ రైజింగ్ అని చెప్పినప్పుడు కొందరికి అనుమానం వచ్చింది. ఇప్పుడు ప్రపంచం మొత్తం అంగీకరిస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద లైఫ్ సైన్సెస్ కంపెనీల్లో ఒకటైన ఆమ్జెన్ ను కొద్దిరోజుల క్రితం ప్రారంభించుకున్నాం మేం ప్రపంచంలోని అత్యుత్తమ సమావేశాలలో ఒకటైన బయో ఏషియాను నిర్వహించాం.. ఇవాళ హెచ్ సీ ఎల్ లో ఉన్నాం గ్లోబల్ కంపెనీగా హెచ్ సీ ఎల్ టెక్ భారతదేశానికి గర్వకారణంగా నిలిచింది. ఇది 60 దేశాలలో ఆపరేట్ చేస్తోంది మరియు 2.2 లక్షల మందికి పైగా ఉద్యోగులను కలిగి ఉంది. డిజిటల్, ఇంజినీరింగ్, క్లౌడ్, ఏఐ రంగాల్లో వరల్డ్ క్లాస్ ఆఫరింగ్స్ క్రియేట్ చేస్తున్నారు 2007లో హైదరాబాద్ వచ్చినప్పటి నుంచి అంచెలంచెలుగా హెచ్ సి ఎల్ పెద్ద స్థాయికి ఎదిగింది. ఇవాళ 3.2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో దాదాపు 5 వేల మందితో కే ఆర్ సీ లో ప్రపంచస్థాయి సదుపాయంతో హెచ్ సీఎల్ టెక్ హైదరాబాద్ లో గొప్ప పనులు చేస్తుంది.

## పెండింగ్ పనులు పూర్తి చేయాలి: స్పెషాలాఫీసర్: చంద్రమోహన్



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 27:(నవభూమి ప్రతినిధి)** కొంపల్లి పురపాలక సంఘు ప్రత్యేక అధికారిగా నియమితులైన. ఎ.చంద్ర మోహన్ గురువారం కొంపల్లి పురపాలక సంఘు కార్యాలంలోవివిధ సెక్షన్ల అధికారులచే సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో కమీషనర్ వివిధ సెక్షన్ల అధికారులు, వార్డ్ అధికారులు, బిల్ కలెక్టర్లు పాల్గోన్నారు. తదనంతరం సమావేశములో ఈ క్రింది అంశములు చర్చించారు. వివిధ వార్డులలో పారిశుధ్య పనులు నిర్వహణ ట్రేడ్ లైసెన్స్ ల జారీ, ఎల్ఆర్ఎస్ ర్వే అడ్వర్టైస్మెంట్, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్స్, ఆన్-అస్సెస్ట్ అండర్ అస్సెస్డ్ ప్రాపర్టీ టాక్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. వివిధ అభివృద్ధి పనులను తెలుసుకొని పెండింగ్‌లో ఉన్న వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి డిప్యూటీ ఇంజనీర్ ఆర్. నరేష్ అసిస్టెంట్ ఇంజనీర్ పి. ప్రవీణ్ , మేనేజర్ . యస్. వెంకటేశం పాల్గొన్నారు

## శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్ :, ఫిబ్రవరి27:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని జీడిమెట్ల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి 54వ బ్రహ్మోత్సవాల జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం వేద పండితుల ఆశీర్వచనల మధ్య తీర్థప్రసాదాలు స్వీకరించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక దేవాదాయ శాఖ అభివృద్ధి గణనీయంగా పెరిగింది అన్నారు శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి వారిఆశీస్సులు నియోజవంగ్గప్రజలపె ఉండాలని కోరారు. నియోజకవర్గంలో ఆయా దేవస్థానాలలో బోనాలు,జాతర మహెూత్సవ కార్యక్రమాలుచూస్తేచాలాసంతోషమేసిందన్నారు..శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్,బండి శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీఅధ్యక్షులుజి.జీతయ్య,ప్రధానకార్యదర్శి జి.బాలప్ప,ఆలయ కమిటీ సభ్యులు ఆంజనేయులు,బాలమల్లేష్,వెంకటేష్,ఎల్లప్ప,శ్రావణ్ కుమార్,పులి సందీప్ గౌడ్ గార్లతోపాటు తదితరులు పాల్గొన్నారు

## "సంక్రాంతికి వస్తున్నాం" వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ ఎంటర్టైన్మెంట్ మీ జీ తెలుగులో!

### ❑ సూపర్ సీరియల్ ఛాంపియన్షిప్, లక్ష్మీ నివాసం ప్రారంభం

**కరీంనగర్, 27 ఫిబ్రవరి ( నవభూమి ):** వరుస సూపర్హిట్ సినిమాలు, సరికొత్త కాన్సెప్టతో ఫిక్షన్, నాన్ఫిక్షన్ షోలతో అలరిస్తున్న జీ తెలుగు మరో ట్రిపుల్ బొనాంజా ఎంటర్టైన్మెంట్తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ ఏడాది సంక్రాంతి బ్లాక్బస్టర్గా నిలిచిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాని వరల్డ్ టెలివిజ్ ప్రీమియర్గా ప్రసారం చేసేందుకు సిద్ధమైంది. జీ తెలుగు 16 సీరియల్స్ పోటీపడే సూపర్ సీరియల్ ఛాంపియన్షిప్, మధ్యతరగతి కుటుంబ కథతో ప్రేక్షకులను ఆకట్టకునేలా రూపొందుతున్న లక్ష్మీ నివాసం సీరియల్ని ప్రారంభించనుంది. సంక్రాంతికి వస్తున్నాం మార్చి 1(శనివారం)న సాయంత్రం 6 గంటలకు, నటులు శ్రీకాంత్, రోజా, రాశి, డైరెక్టర్ అనిల్ రావిపూడి అతిథులు గా హాజరైన సూపర్ సీరియల్ ఛాంపియన్షిప్ గ్రాండ్ లాంచ్ మార్చి 2(ఆదివారం) సాయంత్రం 6 గంటలకు, ప్రేమ, బాధ్యత, బంధాలే ప్రధానంగా సాగే సరికొత్త సీరియల్ లక్ష్మీ నివాసం ప్రారంభం మార్చి 3(సోమవారం) రాత్రి 7 గంటలకు.. మీ జీ తెలుగులో! విక్టరీ వెంకటేష్, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి ప్రధాన పాత్రల్లో నటించిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా జీ తెలుగు వేదికగా బుల్లితెర ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునే కథాంశంతో అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఈ సినిమా బాక్సాఫీస్ హిట్ గా నిలిచింది. ఈ శనివారం సాయంత్రం 6 గంటలకు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ప్రసారం కానుంది. జీ తెలుగు ప్రేక్షకులు అత్యంత ఆసక్తిగా




ఎదురుచూస్తున్న నాన్-ఫిక్షన్ షోలలో ఒకటైన సూపర్ సీరియల్ ఛాంపియన్షిప్ ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభం కానుంది. ఈ లాంచ్ ఎపిసోడ్కి ప్రముఖ నటులు శ్రీకాంత్, రోజా, రాశి, డైరెక్టర్ అనిల్ రావిపూడి, సంక్రాంతికి వస్తున్నాం ఫేమ్ బుల్లిరాజు అతిథులుగా హాజరై మరింత వినోదాన్ని అందించనున్నారు. యాంకర్ రవి, అషు రెడ్డి వ్యాఖ్యాతలుగా వ్యవహరించనున్న ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభమై ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు ప్రసారం అవుతుంది.అంతేకాదు, ఆసక్తికరమైన మలుపులతోసాగే సీరియల్స్తో ఆకట్టుకుంటున్న జీ తెలుగు మరో అద్భుతమైన కథతో రూపొందుతున్న లక్ష్మీ నివాసం సీరియల్ని ప్రారంభించబోతోంది. సాధారణ మధ్యతరగతికి చెందిన లక్ష్మి, శ్రీనివాస్ ల ప్రేమకథ ఆధారంగా ఈ సీరియల్ తెరకెక్కుతోంది. ఈ అందమైన కుటుంబ ప్రయాణం గురించి మరింత తెలుసుకోవాలంటే మార్చి 3 సోమవారం నుంచి ప్రతిరోజూ రాత్రి 7 గంటలకు జీ తెలుగులో ప్రసారమయ్యే లక్ష్మీ నివాసం సీరియల్ మిస్సాకుండా చూసేయండి.

## ఎస్ఎల్బిసి వద్దకు బయల్దేరిన మాజీ మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, నవభూమి ప్రతినిధి-** ఎస్ ఎల్ బి సి ఘటనలో సహాయక చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం దారుణంగా విఫలమైంది.దాదాపు ఐదు రోజులు పూర్తవుతున్నప్పటికీ సహాయక చర్యలు కనీసం ప్రారంభం కాలేదు.వివిధ ఏజెన్సీల మధ్య సమన్వయన్ని సాధించడంలో కూడా ప్రభుత్వం ఫెయిల్ అయింది. కేంద్ర ప్రభుత్వ బృందాలు, రాష్ట్ర ప్రభుత్వ బృందాలు, ఏజెన్సీ మధ్య సమన్వయం లోపించింది. వీరికి డైరెక్షన్ ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్ అయింది మంత్రులు అక్కడికి వెళ్లి హెలికాప్టర్లలో టీవీ ఇంటర్వ్యూలు ఇవ్వడానికి పోటీ పడుతున్నారు తప్ప, సహాయక చర్యలు చేపట్టడంలో పూర్తిగా ఫెయిల్ అయ్యారు. పైనుంచి హెలికాప్టర్ లో చూస్తే సొరంగం లోపల ఏమన్నా కనిపిస్తాదా, ప్రత్యేకంగా చూడడానికి వీఎక్స్ రే కెమెరాలు ఉన్నాయా? హెలికాప్టర్లలో చెక్కర్లు కొట్టుడు టీవీ ఇంటర్వ్యూలు ఏమిటో నాకు అర్థం కావడం లేదు. వారి ప్రాణాలు కాపాడటానికి ప్రతి నిమిషం కూడా చాలా ముఖ్యమైనటువంటిది. క్షణం కూడా చాలా విలువైనటువంటిది. ఎంత తొందరగా సహాయక చర్యలు ప్రారంభించడం ద్వారా వాళ్ల ప్రాణాలు కాపాడే ప్రయత్నం చేయాలి. లోపల ఆహారం లేక తాగునీరు లేక చావు బ్రతుకుల మధ్య కొట్టాడుతున్నారు. వారి ప్రాణాల మీద రాష్ట్ర ప్రభుత్వానికి శ్రద్ధ కరువైంది ఏమో అనిపిస్తుంది. సహాయక చర్యలు ఇప్పటికీ ప్రారంభం కాకపోవడం దారుణం. ప్రమాదం జరగటం దురదృష్టకరం, ఇలాంటి పరిస్థితుల మధ్య ఘటన జరిగింది ఆ విషయాలన్నీ బయటికి రావాలి. జరిగిన సంఘటన తర్వాత ప్రభుత్వ స్పందన బాధాకరంగా ఉంది. రేవంత్ రెడ్డి హెలికాప్టర్ వేసుకొని ఎన్నికల ప్రచారానికి వెళ్లిండు. ఎనిమిది మంది ప్రాణాలు ముఖ్యమా? ఎన్నికల ప్రచారం ముఖ్యమా రేవంత్ రెడ్డికి? కనీసం అక్కడికి వెళ్లి, ఒక డైరెక్షన్ ఇవ్వడంలో రేవంత్ రెడ్డి, నీటి పారుదల మంత్రి పూర్తిగా ఫెయిలయ్యారు. సహాయ చర్యలకు విఘాతం కల్పించవద్దు, ప్రభుత్వానికి సహకరించాలి, సమయమనం పాటించాలని గత నాలుగైదు రోజులుగా బిఆర్ఎస్ పార్టీ ఉంది. బాధ కలిగించే అంశం ఏమిటంటే ఇప్పటివరకు ఒక్క అడుగు ముందుకు పడలేదు ఒక్కొక్కరు ఒక్కో మాట చెబుతున్నారు. అనేక టీమ్ లు వచ్చాయని అంటున్నారు, కానీ డైరెక్షన్ ఈ ప్రభుత్వం ఇవ్వాలి.కానీ అందులో పూర్తిగా ఫెయిల్ అయ్యారు.మేము సమయమనం పాటిస్తుంటే కాంగ్రెస్ పార్టీ చిల్లర రాజకీయాలు చేస్తున్నారు. ఉత్తం టన్నెల్ దగ్గర కూర్చొని బిఆర్ఎస్ మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి బిఆర్ఎస్ మీద బురదచల్లుతున్నాడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి నీళ్లు, వాటరు అంటూ ఏవో ఏవో మాట్లాడుతున్నాడు. ఆయన గురించి మాట్లాడు దండగ. ముఖ్యమంత్రి మాటలకు ఉత్తమ్ మాటలకు పొంతన లేదు. బిఆర్ఎస్ను విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్కు లేదు. తమ తప్పును కప్పిపుచ్చుకోవడానికి, ఇతరుల మీద నెపం నెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఎస్ఎల్బిసి వద్దకు బయల్దేరిన మాజీ మంత్రి హరీష్ రావు నేతృత్వంలోని ఉమ్మడి నల్లగొండ, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు చెందిన బిఆర్ఎస్ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నాయకులు, అంతకు ముందు కోకాపేట్ లోని తన నివాసం వద్ద మీడియాతో మాట్లాడిన హరీష్ రావు కామెంట్స్.

## మార్చి 2న రాందేవ్ రావు అస్పత్రిలో ఉచిత డెర్మాటలజీ ఈఎన్టీ క్యాంప్

### ■ ఆసుపత్రి సీఈఓ డాక్టర్ యోబు

**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 27, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి రాందేవ్ రావు అస్పత్రి లో ఉచిత డెర్మాటలజీ ఈ ఎన్ టీ క్యాంప్ నిర్వహించనున్నట్లు ఆసుపత్రి సీఈఓ డాక్టర్ యోబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 2 వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మెడికల్ క్యాంప్ జరుగుతుందన్నారు. ఈ క్యాంప్ లో చెవి నొప్పి, వినికిడి నష్టం, చెవి నుంచి ద్రవం విడుదల, తల తిరగడం, ముక్కు ముసుకుపోవడం, ముక్కు నుండి రక్తం కారుట, ముక్కు నొప్పి, గొంతు నొప్పి, దగ్గు, చేదు శ్వాస, అలర్జీలకు వైద్య పరీక్షలు చేశారనన్నారు. ఈఎన్ టి సర్జన్స్ డాక్టర్. ఏస్. శ్వేత డాక్టర్ డి లావణ్య లు ఈ వైద్య శిభిరాన్ని పర్యవేక్షణ చేస్తారన్నారు. డాక్టర్ల సలహా మేరకు అవసరమైన వారికి సి టి స్కాన్ రూ. 1000, ఎం ఆర్ ఐ రూ.2000 లకే చేస్తామన్నారు. అదేవిధంగా మొటిమలు, బొల్లి మచ్చలు, మంగు మచ్చలు,



గజ్జి, తామర, ఇతర మచ్చలు, దురదలు, దద్దుర్లు, అలర్జీలు, జుట్టు రాలడం, బట్ట తల, చుండ్రు, పెను కొరకడం, గోరు చుట్లు ఇన్ఫెక్షన్ లకు కూడా పరీక్షలు చేయనున్నామన్నారు. వీటిని డాక్టర్ సి. స్వాతి, డాక్టర్. కె. శ్రీహర్ష లు పర్యవేక్షిస్తారని తెలిపారు. డాక్టర్ల సలహామేరకు సిబిపి, ఏఈసి, ఐజిఈ, ఎనిమియా ప్రొఫైల్, పి టీ ఏ, ఐ ఎం పి, ఓఏఈ పరీక్షలు ఉచితంగా చేస్తామన్నారు. వినికిడి పరికరాలు మీద ప్రత్యేక డిఎం క్యాంప్ ఉంటుందని డాక్టర్ యోబు తెలియజేశారు. ఈ ఉచిత క్యాంప్ డాక్టర్ కమలాకర్, డైరెక్టర్ విక్రందేవ్ రావు, మీరా రావు, ప్రశాంత్ రెడ్డి, అపర్ణ రావు ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందన్నారు

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి





**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 27: (నవభూమి ప్రతినిధి)** మహాశివరాత్రి సందర్భంగా ఈరోజు నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయం మరియు శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో వెలసినటువంటి శివలింగానికి ఆలయ కమిటీ వాసుల ఆహ్వాన మేరకు ప్రత్యేక పూజలు నిర్వాహించి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని స్వామి వారిని కోరి అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి .ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రీతని శ్రీను, నిజాంపేట్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ జీవన్ రెడ్డి, అంజాద్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్‌ని కలిసిన ఆలయ నూతన కమిటీ



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 27, (నవభూమి ప్రతినిధి) :** పాండురంగ నగర్, మోతి నగర్ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం నూతన కమిటీ ఏర్పాటైన సందర్భంగా గురువారం కమిటీ సభ్యులు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ని తన జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపి శెట్టి రాఘవేందర్, సుధాకర్ రెడ్డి, కమిటీ మెంబర్స్ రామకృష్ణారావు, బుచ్చయ్య, నరసింహులు, జనార్ధన్, మల్లికార్జున్ రెడ్డి, నాగేశ్వరరావు, అనుపమ, తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

**ఖమ్మం, క్రైం, నవభూమి, ఫిబ్రవరి 27**: యువతిని హత్య చేసిన కేసులో నిందితుడికి జీవిత ఖైదుతో పాటు పది వేల రూపాయల జరిమానా విధిస్తూ సత్తుపల్లి 6వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జి ఎం. శ్రీనివాస్ తీర్పును వెలువరించినట్లు సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తలింగయ్య తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. 2020 సంవత్సరంలో పెనుబల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన యువతి హత్య కేసును అప్పటి అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేసి చార్జ్‌షిట్‌ను సమర్పించగా వాదోపవాదనలు విన్న న్యాయాధికారి యం.శ్రీనివాస్ గురువారం నిందితుడు..

# నల్లగండ్ల సోమేశ్వర ఆలయంలో అన్న సమారాధన

■ అన్నదానం చేయించిన మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా





**శేరిలింగంపల్లి- నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 27:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల నల్లగండ్ల గ్రామంలోని శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానంలో మహా శివరాత్రి పండుగ సందర్భంగా అన్న సమారాధన గావించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం మహా శివరాత్రి సందర్భంగా కొమిరిశెట్టి సాయిబాబా చేయిస్తున్న అన్నదానం ఈ సంవత్సరం కూడా 1500 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిపించారు. శివుడికి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమంలో సాయిబాబా పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాలు వడ్డించారు. ఈ మహా శివరాత్రి ఉత్సవాల్లో శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి విజయ భారతి హాజరుకాగా ఆలయ అర్చకులు సంగమేష్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం ఆలయ కమిటీ ప్రతినిధులు మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చెన్నం రాజు, భిక్షపతి, యాదగిరి, నారాయణ, నరేష్ సింగ్, విజేందర్ రెడ్డి, గిరి, శివ కుమార్, బాలరాజు, శ్రీనివాస్ రెడ్డి, శివ కుమార్, సందీప్, రవి, తదితరులు పాల్గొనడం జరిగింది

# ఓల్డ్ హాఫీజ్ పేటలో అన్న సమారాధన

■ శివాలయంలో పరమేశ్వరుడికి అభిషేకం

■ పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 27:** మహా శివరాత్రి పండుగను పురస్కరించుకుని ఓల్డ్ హాఫీజ్ పేట పరిధిలోని శివాలయంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరమేశ్వరుడికి అభిషేకం చేశారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ మహా శివరాత్రి పర్వదినం అతి పవిత్ర దినం అని, ఉపవాస దీక్షలతో, జాగారంతో అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని తెలిపారు. ప్రజలందరిపై ఆ మహాదేవుని కృపా కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని మనసారా ప్రార్థిస్తూ, మహాశివుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. ఈ అన్న సమారాధన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పి.అశోక్ గౌడ్, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ప్రకాష్ గౌడ్, భక్తులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయి

■ బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్






**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 27:(నవభూమి ప్రతినిధి)-** సుభాష్ నగర్ డివిజన్ ఎస్ఆర్ నాయక్ నగర్ నందు బిఆర్ఎస్ యువ నాయకులు దొంతిరి కార్తీక్ రెడ్డి జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. 2023 డిసెంబర్ లో నిర్వహించిన రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ లో బిఆర్ఎస్ పార్టీతో పాటు నా గెలుపుకై ఎంతో కృషి చేసిన యువ నాయకులు దొంతిరి కార్తీక్ రెడ్డి మరణం నన్ను ఎంతో బాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ డివిజన్ కార్పొరేటర్ జి. సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలె శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, రుద్ర జగద్గిరిగుట్ట వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, నాయకులు గుబ్బాల లక్ష్మీనారాయణ, చారి, దుర్గారావు, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, బాలాజీ నాయక్



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి (నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 191ఎన్టీఆర్ నగర్ కాలనీలో మహా శివరాత్రి సందర్భంగా ముఖ్య అతిథులుగా మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ మరియు కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, బాలాజీ నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## బొమ్మల గుడి దేవాలయంలో సంగీత కార్యక్రమాలు



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** మహాశివరాత్రి సందర్భమున హయత్ నగర్ లోని బొమ్మల గుడి దేవాలయంలో భక్తి సంగీత కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో కళాకారులు శృడిగే వెంకటేశం గౌడ్ సూధం కేశవులు సాగర్ కిషన్ రావు వెంకటేశ్వరరావు డోలక్ సత్యనారాయణ భక్తుల చేత ఈ బృందం వారు ప్రశంసలను అందుకున్నారు అని తెలియజేశారు

## దరువు అంజన్నను పరామర్శించి సంతాపం వ్యక్తంచేసిన టియు డబ్ల్యూజె (ఐజెయు) అధ్యక్షుడు: విరాహత్ అలీ

**కుత్బుల్లాపూర్,ఫిబ్రవరి 27:(నవభూమి ప్రతినిధి)** ప్రజాగాయకుడు,తెలంగాణ ఉద్యమ కారుడు, ఓ యు జెఏసీ ఛైర్మన్ దరువు అంజన్న మాతృమూర్తి కమ్మరి లలితమ్మ పరమపదించడంతో ,టి యు డబ్లూ జె (ఐజెయు) అధ్యక్షుడు విరాహత్ అలి దరువుఅంజన్న ను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేయడం జరిగింది,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంజన్న తో ఆయన కుటుంబంతో తనకున్న సాన్నిహిత్యాన్ని ,1990 దశకంలో సమాజం కోసం,తెలంగాణ ఉద్యమం కోసం తాము కలిసి చేసిన కార్యక్రమాల గురించి గుర్తు చేసుకున్నారు, లలితమ్మ మృతి పట్ల అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని సూచించిన విరాహత్ అలీ ,ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జె ఐ జె యు మేడ్చల్ జిల్లా అధ్యక్షుల గడ్డమీది బాలరాజు, దయాకర్ రెడ్డి ,శ్రీనివాస్, అంజన్న కుటుంబ సభ్యులని పరామర్శించి సంతాపం తెలిపారు



# చెరువుల సంరక్షణ మనందరి బాధ్యత

- హఫీజ్ పేట కొత్త కుంట సుందరీకరణ పూర్తి
- ప్రారంభించిన పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 27:** హఫీజ్ పేట డివిజన్ పరిధిలో గల కొత్త కుంట చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులు పూర్తయ్యాయి. జీహెచ్ఎంసీ, జెన్ ప్యాక్ట్, యునైటెడ్ వే ఐటి కంపెనీ సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా చేపట్టిన సుందరీకరణ, అభివృద్ధి పనులు పూర్తయిన సందర్భంగా మాదాపూర్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్, ఐటి సంస్థ ప్రతినిధులతో కలిసి పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ గురువారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ చెరువుల సంరక్షణ మనందరి బాధ్యత అని, చెరువులను సంరక్షించి నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. మురికి కూపంలా మారిన చెరువును పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పనులు పూర్తి చేశామని తెలిపారు. చెరువు సుందరీకరణలో భాగంగా చెరువు కట్టను పటిష్టం చేయడం, మురుగు నీరు చెరువులో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ మురుగు నీటి కాల్వ నిర్మాణం, అలుగు మరమ్మత్తులు, వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపడుతున్నామని తెలియచేశారు. చెరువు సంరక్షణలో భాగంగా చెరువు చుట్టూ ఫెన్సింగ్ (కంచె) నిర్మాణం చేపడుతున్నామని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, జన్ పార్టీ యునైటెడ్ వే కంపెనీ ప్రతినిధులు హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే, కార్పొరేటర్, అతిథులు మొక్కలు నాటారు. ఇందులో సీనియర్ నాయకులు జి.లక్ష్మారెడ్డి, బాలింగ్ యాదగిరి గౌడ్, జి.సంగారెడ్డి, కృష్ణ ముదిరాజ్, నిమ్మల ధాత్రినాథ్ గౌడ్, కరుణాకర్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు









# మల్లికార్జున స్వామి ప్రజలందరిని చల్లంగా కాపాడు

- బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 27:(నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల డివిజన్ జీడిమెట్ల గ్రామంలోని శ్రీ భ్రమరాంబిక, కేతమ్మ సమేత శ్రీ మల్లికార్జున స్వామి దేవాయం జాతర కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర కార్యక్రమంలో భాగంగా ఈరోజు రుద్రాభిషేకం, స్వామివారి కల్యాణ మహోత్సవం, గొర్రెపోతుల రథోత్సవం, అగ్నిగుండం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ. మహిమాన్విత మల్లికార్జున స్వామి చల్లని చూపు, కరుణా కటాక్షాలతో ప్రజలందరికీ చల్లంగా చూడాలన్నారు. అనంతరం స్థానికంగా గల నల్ల పోచమ్మ దేవాలయంను సందర్శించిన ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ భ్రమరాంబిక, కేతమ్మ సమేత శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్దిరాములు, కాలే నగేష్, గుమ్మడి మధుసూదన్ రాజు, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, కాలే గణేష్, బాల మల్లేష్, ఎల్.కె.నర్సింహ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# పంచాయతీ ఆవరణలో చెట్లు నరికివేత

- నీడనిచ్చే చెట్లను ఎందుకు నరికారు..?
- అధికారుల నిర్లక్ష్యం వల్లే చెట్లు నరికారు
- పోలీసులకు ఫిర్యాదు చేశామన్న సెక్రెటరీ

**కల్లూరు, నవభూమి, ఫిబ్రవరి 27:** తెలంగాణ ప్రభుత్వం కోట్లాది రూపాయలు హెచ్చించి, గత కొన్ని సంవత్సరాలుగా హరితహారం కార్యక్రమం చేపట్టి మొక్కలు నాటుతున్నారు. అందరూ మొక్కలు నాటే విధంగా ప్రజలను ప్రోత్సహిస్తూ, నాటిన మొక్కలను కాపాడే బాధ్యత పంచాయతీ అధికారుల పాత్ర ముఖ్యంగా ఉంటుంది. కానీ వీటన్నిటికీ విరుద్ధంగా మండల పరిధిలోని



పేరువంచ గ్రామంలోని గ్రామపంచాయతీలో జరిగింది పంచాయతీ ఆవరణలో ఉన్న నాలుగు పెద్ద పెద్ద చెట్లను గుర్తుతెలియని వ్యక్తులు నరికారంటూ కార్యాలయ సెక్రటరీ కే రాజు వివరణ ఇవ్వటం విడ్డూరంగా ఉంది

# అల్వాల్ లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో శివరాత్రి ప్రత్యేక పూజలు - అన్నదానం







**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 27 :** మహాశివరాత్రి జాగరణ చేసిన శివ భక్తులకు అన్న ప్రసాదన వితరణ గావించిన సురేష్ ఎలక్ట్రికల్ అండ్ సౌండ్ సిస్టం నిర్వాహకులు సురేష్ అండ్ రవి కుటుంబ సభ్యులు ఎన్నో సంవత్సరాలుగా భక్తులకు అన్న ప్రసాద వితరణ చేయుట వలన ఎంతో సంతోషంగా ఉందని దేవుని ఆశీస్సులతో భక్తుల సహకారం తో నిర్విఘ్నంగా కొనసాగుతున్నదని అభిప్రాయపడ్డారు కార్యక్రమంలో రమాదేవి దంపతులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు  అల్వాల్ లోతుకుంట శ్రీ విజయ గణపతి దేవాలయం లో మహాశివరాత్రి సందర్భంగా లారీ అసోసియేషన్ వారిచే శివపార్వతుల కళ్యాణం కన్నుల పండుగగా జరిపించారు. సభ్యులు కుటుంబ సమేతంగా హాజరై నారు ఈ కార్యక్రమంలో బలవంత రెడ్డి, కన్నా, శేఖర్, నరహరి ,అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# శివుని ఆశీర్వాదం ఉండాలని పూజా కార్యక్రమాలు

## కబడ్డీ చైర్మన్ మద్ది  కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పూజ

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి–** ఈరోజు చంపాపేట్ డివిజన్లోని దుర్గా నగర్ కాలనీలో పురాతన శివాలయం దేవాలయంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా దర్శించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో రంగారెడ్డి  జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ ఎమ్మ భాష బీరప్ప భాస్కరరావు గురు ప్రసాద్ మొదలగు భక్తులు దర్శించుకోవడం జరిగింది



# జయరాజ్ ప్రకృతి సేవకు రిటైర్మెంట్ లేదు

- శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్
- సింగరేణి భవన్ లో ఘనంగా జయరాజ్ ఉద్యోగ విరమణ
- పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని, సినీ దర్శకులు నర్సింగరావు, సుద్దాల అశోక్ తేజ, వెన్నెల గద్దర్






**హైదరాబాద్ ఫిబ్రవరి 27 (తుమ్మలపల్లి ప్రసాద్ / నవభూమి స్టేట్ బ్యూరో చీఫ్):** జయరాజ్ ఉద్యోగ పరంగా రిటైర్మెంట్ తీసుకున్నప్పటికీ, సమాజానిక, ప్రకృతి కి చేసే సేవకు రిటైర్మెంట్ కాలేదని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు. ప్రజాకవి జయరాజ్ సింగరేణి సంస్థ లో ఉద్యోగ విరమణ గురువారం సింగరేణి భవన్ లో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన స్పీకర్ గడ్డం ప్రసాద్ మాట్లాడుతూ జయరాజ్ నాకు ఎన్నో సంవత్సరాలుగా ఆత్మీయ మిత్రుడు, సోదర సమానులు, సమాజం యెడల మా ఇద్దరు భావాలు ఒకటే, కవిగా, సమాజ సేవకుడిగా ఒక అంబేద్కరిస్టుగా, ప్రకృతి ప్రేమికుడిగా ఆయన సమాజంలో మరింత మార్పు తీసుకురావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని అన్నారు.

జయరాజు పదవి విరమణ సభకు తాను సింగరేణి భవన్ కి రావడం మరచిపోలేని రోజని అన్నారు. సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యలను జయరాజు నా దృష్టికి తీసుకువచ్చారు, వాటిని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరింప చేసేందుకు ప్రయత్నం చేస్తానని అన్నారు. సింగరేణి ని ప్రైవేట్ పరం కానీయకుండా నా వంతు కృషి చేస్తానని హామీ ఇస్తున్నానని స్పీకర్ పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ పొందిన జయరాజు దంపతులు, కుటుంబం సభ్యులతో శేష జీవితం ఆనందమయంగా గడపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. మరో ముఖ్య అతిథి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ జయరాజ్, తాను కొత్తగూడెం లో అనేక ఉద్యమాలలో కలిసి పని చేశామని గుర్తు చేసుకున్నారు. ప్రకృతిని పూర్తిగా ఆస్వాదించగలిగినవాడు మా తమ్ముడు జయరాజ్ అని అన్నారు. జయరాజ్ నాకు 30 ఏళ్లుగా స్నేహితుడు అయినందుకు నేను చాలా గర్వపడుతున్నానని, ఆయన నిర్వర్తిస్తున్న రంగాలలో మరింతగా సేవ చేయాలని కోరుకుంటున్నానని కూనంనేని అన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథి డాక్టర్ వెన్నెల గద్దర్ మాట్లాడుతూ జయరాజన్న నాకు తండ్రి సమానులు, నాన్న గద్దరన్నా దూరమయ్యాక, నాకు మొదటిసారి వచ్చిన అవకాశంతో తర్జనభర్జన పడుతున్నప్పుడు, అన్న నాకు ఫోన్ చేశారు. ధైర్యంగా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోమని చెప్పారు. పార్లమెంటు బాటలో మనం ఉండాలని సూచించారు. నీకు అవకాశం వచ్చింది బిడ్డ, నువ్వు ముందుకెళ్లు నేనున్నానని నాకు దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ సాంస్కృతిక సారథి అవకాశం అప్పుడు కూడా నేను తీసుకోవాలా వద్దా అనే మీమాంశలో ఉన్నప్పుడు నీకు ఏది ఇచ్చినా వద్దనకని అన్నారు. అన్న శేష జీవితం మరింత ఆనందమయంగా సాగాలని కోరుకుంటున్నానని వెన్నెల అన్నారు. సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ మాట్లాడుతూ ప్రజాకవి, సామాజికవేత్త, రుద్రకవి ఒక మహాకవి, డాక్టర్ జయరాజు ఉద్యోగ విరమణతో పాటల ఆకాశంలో విహరించనున్నాడు.

కొండల్లో అక్షర దీపం వెలగాలి అన్నప్పుడే ఒక పెద్ద పాట దీపంలా ఒక వెలుగులో నా మనసులో నిలిచిపోయినటువంటి అవకాశం దొరికింది. అలా నాతో పాటు సినిమా పాటలు రాసినటువంటి నా పాట స్నేహితుడు, నా పాత స్నేహితుడు కుటుంబం మనిషి, ఇంకా అనేక విజయాలు పొందాలని కోరుకుంటున్నానని అన్నారు. మూడు విజయాలు పొందాలి ఒకటి కుటుంబం జయరాజు అన్న ప్రజల మనసులని ఎంతో గెలిచినాడు, కుటుంబంలో కూడా అంతే బాగా గెలిచినాడు, వాళ్ళ కొడుకు కోడలు పిల్లలు వాళ్ళందరూ ఇప్పటికీ పంచ ప్రాణంగా చూసుకుంటున్నారంటే ఆ ఇంటి కోడల్ని కూడా నేను అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. సినిమాకి అంతర్జాతీయ ఖ్యాతిని అర్జించిన, సినీ డైరెక్టర్ బి నర్సింగరావు మాట్లాడుతూ జయరాజు కారణజన్ముడు అన్నారు. ఆయన చేస్తున్న కార్యక్రమాలు ఆయన్ను రక్షించాయన్నారు. ఉద్యోగ విరమణ పొందినప్పటికీ ప్రపంచంలో ఆయన చేయాల్సింది ఇంకా ఎంతో ఉందని తెలిపారు. సింగరేణి డైరెక్టర్ ఎస్ డి సుబానీ అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర నాయకులు రాములు, కార్మిక నేత బొజ్జా బిక్షమయ్య, ప్రముఖ హైకోర్టు న్యాయవాది కదిరే కృష్ణ, మరో గేయ రచయిత యశ్ పాల్, భద్రాద్రి జిల్లా సిపిఐ కార్యదర్శి సాబీర్ పాషా, కార్మిక నేతలు కెంగర్ల మల్లయ్య, సంపత్ కుమార్, కొత్తగూడెం లోని జయరాజు ప్రకృతి ఆశ్రమం కో – ఆర్డినేటర్ జి. సుగుణా రావు, టి. వెంకన్న, అర్జునరావు, భాస్కర్ లు జయరాజు దంపతులకు మొక్కను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఇంకా అనేక మంది అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, బంధు మిత్రులు పాల్గొన్నారు










నవభూమి


# లోతుకుంటలో చికెన్ మేళ

## చికెన్ కోడిగుడ్లు వినియోగంపై అవగాహన



**అల్వాల్, నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 27 :** అల్వాల్ పట్టణ పరిధి లోతుకుంట వెంకటరావు విగ్రహం కూడలి, లక్ష్మీకళ మందిర్ సమీపంలో గురువారం అల్వాల్ చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్, శ్రీ వెంకటేశ్వర హైచ్చరిస్ ఆధ్వర్యంలో చికెన్, కోడిగుడ్ల మేళా నిర్వహించారు. చికెన్ కోడిగుడ్ల వినియోగం పై అవగాహనతొ కల్పించారు. 90 డిగ్రీల వేడిలో ఉడకబెట్టిన గుడ్లను చికెన్ తినడం వలన ఎలాంటి హాని ఉండదని నిపుణులు పేర్కొన్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం కోళ్ళ ఫారాలలో బర్డ్ ఫ్లూ అని వస్తున్న వదంతుల వలన ప్రజలు చికెన్ మరియు కోడి గ్రుడ్లు తినుటకు బయపడుతున్నారని, ప్రస్తుత పరిస్థితులో కోడి మాంసం, కోడి గ్రుడ్లు బాగా ఉడికించి తినటం వలన మనుష్యుల ఆరోగ్యానికి ఎటువంటి హాని ఉండదని వెల్లడించారు. ప్రజలందరికి చికెన్, కోడి గుడ్లు వినియోగంచటం పై అవగాహన కల్పించేందుకు ఈ చికెన్ మేళా ఏర్పాటు చేశామని తెలిపారు. పైగా వీటివలన మంచి ప్రోటీన్ లభిస్తుందని తద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుందని వైద్య నిపుణులు శాస్త్రీయంగా తెలియచేయుచున్నారని స్పష్టం చేశారు. కావున ఇదే విషయం కరోనా టైమ్ లో కూడా నిరూపితమైనదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ సుదర్శన్ రెడ్డి జనరల్ సెక్రెటరీ కొండల్ ట్రెజరర్ కృష్ణారెడ్డి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి





**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 27:(నవభూమి ప్రతినిధి)** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి మహాశివరాత్రి సందర్భంగా 191 ఎన్టీఆర్ నగర్ లొని శివాలయం పార్కు ఆవరణం లోని నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి,ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, వార్డ్ మెంబర్ ఆవల రాము యాదవ్, కమిటీ ప్రెసిడెంట్ రెడ్డిపల్లి సుధాకర్, కమిటీ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మి, కాలప్ప తదితరులు వ్యక్తులు కె ఏస్ ఆర్ గారి అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# మెట్రో పిల్లర్‌ను కారు ఢీకొని ఐదుగురికి గాయాలు

**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 27, (నవభూమి ప్రతినిధి) :** అతి వేగంతో అజాగ్రత్తగా కారు నడుపుతూ మెట్రో పిల్లర్ ను ఢీ కోట్టిన ప్రమాదంలో ఐదుగురికి గాయాలు అయిన సంఘటన కేపీహెచ్ బీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...బుధవారం రాత్రి 11:30 గంటల సమయంలో షిఫ్ట్ కారు (టీఎస్ 15ఎఫ్ఎఫ్ 7542) నెంబర్ గల కారులో తమ పని నిమిత్తం కూకట్ పల్లి నుంచి పటాన్ చెరు వైపు వెళ్తుండగా పిల్లర్ నెంబర్ 751 దగ్గర అతి వేగంతో ఆజాగ్రత్తగా కారు నడిపి మెట్రో పిల్లర్ కు ఢీ కోట్టాడు. అందులో ఉన్న ఐదుగురి వ్యక్తులకి గాయాలు అయ్యాయి. అట్టి కారు మరొక క్రెటా కార్ కు ఢీ కొనగా అట్టి కారు కూడా డ్యామేజ్ అయింది. పెట్రోలింగ్ మొబైల్ ఇన్చార్జి సిద్ది రాముల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. గాయాలకు గురైన



వారిని చికిత్స నిమిత్తం ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

# ఏజెన్సీ అధికారులతో ప్రత్యేక సమావేశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, నవభూమి ప్రతినిధి-** వ్యవసాయశాఖ మంత్రి ఆదేశాలతో ఈ రోజు సచివాలయంలో వ్యవసాయశాఖ సెక్రటరీ రఘునందన్ రావు, రాష్ట్ర వ్యవసాయశాఖ సంచాలకులు గోపి , అడిషనల్ డైరెక్టర్ ఎరువుల విభాగాన్ని పర్యవేక్షించే అధికారులు ఏజెన్సి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, సరఫరాలో పంపిణీపై పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహించారు. సమీక్షలో భాగంగా ఒకటి రెండు జిల్లాల నుంచి వార్తా పత్రికలలో ప్రచురితమైన అసత్య కథనాల గురించి ఆరా తీశారు.

యాసంగి 2024-25 సీజన్లో ఇప్పటి వరకు 10.36 యూరియా రైతులకు అందుబాటులో ఉంచడం జరిగినదని. ఇప్పటి వరకు రైతులు 9.21 యూరియా ఎరువులను పంట అవసరాలకు కొనుగోలు చేసారని. రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు వరకు 1.08 యూరియా నిలువలు అందుబాటులో వున్నాయాని అధికారులు వివరించారు. అంతేకాకుండా గౌరవ మంత్రి ఆదేశానుసారం రాష్ట్రానికి కావలసిన ఎరువులను ఎప్పటికప్పుడు రైతులకు సరఫరా చేసేటందుకు కేంద్ర ప్రభుత్వముతో నిరంతరం సంప్రదింపులు చేస్తున్నట్టు తెలిపారు. వివిధ కంపెనీలకు చెందిన సుమారు 41,000 యూరియా రాష్ట్రానికి రానుందని, అదికాక త్వరితగతిన మరో 30,000 యూరియా సరఫరాకు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు.

ఎరువుల కొనుగోలు కేంద్రాలను తెరిచి రైతులకు అందుబాటులో వుండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను సహకార సంఘాల కేంద్రాల అధికారులను మంత్రి తుమ్మల ఆదేశించారు. మార్క్ఫెడ్



జిల్లా వ్యవసాయ శాఖ అధికారులను ఎరువుల లభ్యతపై సమీక్ష జరుపుకుంటూ రైతులకు కావలిసిన యూరియాను ఇకముందు కూడా ముందస్తుగా తెప్పించి అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ క్రమంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని కోరారు. రాష్ట్ర ప్రభుత్వము ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకొంటూ, పంటకాలము కంటే ముందే మార్క్ ఫెడ్ దగ్గర ప్రారంభనిల్వలు ఉంచుకొని, రోజు వారీ నివేదికల ఆధారంగా కట్టుదిట్టంగా అన్ని జిల్లాలకు రానున్న పదిరోజులకు సరిపడా యూరియాను ముందుగానే సరఫరా చేసి, పంపిణీలో నిరంతరం పర్యవేక్షించినప్పటికీ, కొంతమంది స్వప్రయోజనాల కోసం కొన్ని వేదికలను ఆధారంగా చేసుకొని రైతాంగాన్ని ఆందోళన పరిచే ప్రయత్నం చేశారని, అటువంటి వారికి చిన్న అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా ఉండాలని, ఈ ప్రభుత్వానికి రైతుల ప్రయోజనాలే మొట్టమొదటి ప్రాధాన్యమని తెలిపారు. ఇకముందు ఇటువంటి కట్టు కథల్ని ప్రారంభములోనే కొట్టివేసే విధంగా సమాచారం ప్రతి ఒక్కరి దగ్గర అందుబాటులో ఉండేవిధంగా చేపట్టాల్సిన చర్యలపై కార్యదర్శి ని నివేదిక కోరడమైనది

# చిన్న పరిశ్రమలు బతకాలంటే సింగరేణి బొగ్గు ధర తగ్గించాలి

- విద్యుత్తేతర బొగ్గు వినియోగదారుల విజ్ఞప్తి
- సింగరేణి మార్కెట్ ను రక్షించుకునేందుకు అన్ని చర్యలు: సింఎండి బలరామ్




**కొత్తగూడెం ఫిబ్రవరి 27 నవభూమి ప్రతినిధి:** బొగ్గు ఆధారిత సిమెంటు, స్పాంజ్, ఐరన్, సిరామిక్స్, ఫార్మా వంటి పరిశ్రమలు నేటి క్లిష్ట మార్కెట్ పరిస్థితుల్లో మనుగడ సాగించాలంటే సింగరేణి సంస్థ తన బొగ్గు ధరను తగ్గించాల్సిన అవసరం ఉందని విద్యుత్తేతర పరిశ్రమల యాజమాన్యాలు సింగరేణి సంస్థకు మొర పెట్టుకున్నాయి.ముఖ్యంగా తమ పరిశ్రమల మనుగడ, తమపై ఆధారపడిన వేల మంది స్థానిక చిరు ఉద్యోగుల భవిష్యత్ దృష్ట్యా తక్కువ ధరకు బొగ్గును విదేశాల నుంచి లేదా ఇతర బొగ్గు సంస్థల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందన్నారు. తొలిసారిగా అన్ని ఏరియాల జీఎంలు, క్వాలిటీ జీఎంలు, క్వాలిటీ ఇన్ఛార్జీలతో కలిసి సింగరేణి భవన్ లో గురువారం సంస్థ నిర్వహించిన విద్యుత్తేతర వినియోగదారుల సమావేశంలో దాదాపు 60కి పైగా సంస్థల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. గత ఏడాది సింగరేణి ఉత్పత్తి చేసిన 70 మిలియన్ టన్నుల బొగ్గులో 9 మిలియన్ టన్నులను విద్యుత్తేతర వినియోగదారులు కొనుగోలు చేశారని,ఈ ఏడాది కేవలం 5 మిలియన్ టన్నులను మాత్రమే తీసుకోవడానికి కారణాలను ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ తెలుసుకున్నారు. దీనిపై అన్ని సంస్థల ప్రతినిధులు



మాట్లాడుతూ... సింగరేణి తో తమకు దశాబ్దాల అనుబంధం ఉందన్నారు. రవాణా సమస్యలు లేకుండానే సింగరేణి నుంచి బొగ్గు తీసుకునే అవకాశం కూడా ఉందన్నారు.కానీ, పోటీ మార్కెట్లో ఇప్పటికే తాము ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నామని, సింగరేణి బొగ్గు ధరలు ఎక్కువ ఉన్నందున తాము అంతకన్నా తక్కువ ధరకు లభిస్తున్న కోలిండియా, విదేశీ బొగ్గు వైపు మొగ్గు చూపాల్సి వస్తుందని పేర్కొన్నారు.దూర ప్రాంతాల నుంచి బొగ్గును కొనుగోలు చేస్తున్నప్పటికీ సింగరేణి ధరతో పోల్చితే తక్కువకే లభిస్తోందన్నారు. బొగ్గు ధరను తగ్గిస్తే సింగరేణి నుంచి స్వీకరించడానికి సంసిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. బొగ్గు నాణ్యత విషయంలోనూ లేవనెత్తిన అంశాలపై సంబంధిత అధికారులకు సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాలు జారీ చేశారు.నాణ్యత విషయంలో కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వినియోగదారుల ప్రయోజనాలను,సింగరేణి మార్కెట్ను రక్షించుకునేందుకు అవసరమైన అన్ని చర్యలపై సమాలోచనలు జరిపి తగిన నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన రోజుల్లో సింగరేణి నుంచి బొగ్గును స్వీకరించాలని కోరారు. త్వరలో మరొక సమావేశాన్ని కూడా ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు. సమావేశంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం),ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), ఎగ్జిక్యూటివ్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభానీ, జీఎం(మార్కెటింగ్) డి.రవి ప్రసాద్, జీఎం(సీపీపీ) మనోహర్, ఓఎస్డీ (మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖరరావు, డీజీఎంలు ,సురేందర్ రాజు, శ్రీవాస్తవ, అడిషనల్ మేనేజర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నవభారత్, ఐటీసీ, ఓరియంట్ సిమెంట్, అల్ట్రా టెక్ సిమెంట్, దివీస్ ల్యాబరేటరీస్, హెటిరో ఫార్మా, సిర్పూర్ పేపర్ మిల్స్ తదితర సంస్థల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు

## మచ్చ బొల్లారం సర్వేషుని గుట్టలో ప్రత్యేక పూజలు





**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి , ఫిబ్రవరి 27 :** మచ్చ బొల్లారం మల్లికార్జున దేవస్థానం సర్వేశుని గుట్ట దగ్గర మల్లన్న స్వామి కళ్యాణోత్సవం శోభాయానంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పురస్కరించుకుని కల్యాణోత్సవం ఆనవాయితీగా జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో నిర్వాహకులు వినయ్ కుమార్ నర్మద, ఎల్లేష్ సంధ్య, మహేష్ పావని కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు మాజీ ఎంబీసీ చైర్మన్ నంది కంటి శ్రీధర్, అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి, డోలి రమేష్, జగదీష్ గౌడ్ ,సూర్య ప్రకాష్, పవన్, శ్రీనివాస్ ,శోభన్, సతీష్, రాజు తదితరులు పాల్గొన్నారు

## శివుని ఆశీస్సులు అందరిపై ఉండాలి





**కుత్బుల్లాపూర్ -ఫిబ్రవరి 27: (నవభూమి ప్రతినిధి)** శివుని ఆశీస్సులు అందరిపై ఉండాలనీ కాంగ్రెస్ పార్టీ క్యాంపన్ కమిటి సభ్యులు ఎల్ నర్సింహగౌడ్ అన్నారు. దుండిగల్ లో గురుస్వాములు వీరేశ్,లింగం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన శివ కళ్యాణం లో కాంగ్రెస్ నాయకులు ఎల్ నర్సింహ గౌడ్ పావని గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలో శివ భక్తులు పాల్గొన్నారు

## పెద్దమ్మతల్లి బోనాల మహోత్సవాలకు రావాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కు ఆహ్వానం



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 27:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను తన నివాసం వద్ద దుందిగల్ పెద్దమ్మతల్లి బోనాలకమిటీసభ్యులుమర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానాన్ని అందజేశారు.. అనంతరం వారి ఆహ్వానాన్ని స్వీకరించి సానుకూలంగా స్పందించారు..ఈ కార్యక్రమంలో దుందిగల్ పెద్దమ్మతల్లి ఆలయ ఫౌండర్ చినంగి వెంకటేశం ముదిరాజ్,ఆలయ కమిటీ అధ్యక్షులు తలారి రాజ్ కుమార్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు చెల్కల లక్ష్మణ్ ముదిరాజ్, కార్యదర్శి దొంతి మహేష్ ముదిరాజ్,ఎస్. వేంకటేశం,మల్లేష్,ఉప్పరి కృష్ణ,నాగరాజు, నరేంద్ర బాబు గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు..

## శివాలయాలను దర్శించుకున్న.. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి : సొంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 27:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారంలో గల మహాశివరాత్రి సందర్భంగా వివిధ శివాలయాలను దర్శించుకున్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి .పూజలు చేసిన అనంతరం సొంటిరెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలందరూ ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకోవడం జరిగినది . ఈ కార్యక్రమంలో దండే రాజు మరలింగ పవన్ హర్భజన్ సింగ్ మహేష్ గౌడ్ మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## పంజాగుట్టలో కారు ఓనర్ హల్చల్

### "2 నిమిషాల్లో ట్రాన్స్ఫర్ చేయిస్తా' అంటూ ట్రాఫిక్ పోలీసుల మీద చిందులు

**హైదరాబాద్ - ఫిబ్రవరి 27:(నవభూమి ప్రతినిధి)** నాలుగు వేల పెండింగ్ చలానా కోసం నా కారు ఆపడానికి ఎన్ని గుండెలు. నా ఇంట్లో కారుకు 16 వేల పెండింగ్ చలానా ఉంది. ఎవరూ అడగలేదు.. నన్నే ఆపుతావా అంటూ వీరంగం.పంజాగుట్ట మెర్క్యూర్ హెూటల్ వద్ద వాహన తనిఖీలలో పెట్టుకున్నారు.భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది



## భవాని రామలింగేశ్వర స్వామి కళ్యాణంలో పాల్గొన్న మాజీ డిసిసి అధ్యక్షులు కెఎం ప్రతాప్



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 27:(నవభూమి ప్రతినిధి)** మహాశివరాత్రి పండుగ సందర్భంగా,సూరారం కాలనీలో శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి కుత్బుల్లాపూర్ గ్రామంలో పాత శివాలయంలో నిర్వహించిన శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి, ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కె.యం.ప్రతాప్ విచ్చేసి ప్రత్యేకపూజాకార్యక్రమాలనునిర్వహించారుఈ సందర్భంగా,. ప్రతాప్ మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు మహాశివరాత్రి పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు. పరమశివుడు ప్రజలందరిని చల్లగా చూడాలని వేడుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయ సలహాదారులు నందగోపాల్, అధ్యక్షులు రవీందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మోహన్ రాజు, కార్యదర్శి రామచంద్ర రెడ్డి, ఉపాధ్యక్షులు ప్రసాద్ రెడ్డి, సభ్యులు వెంకట్,నవీన్ రెడ్డి, జయరాం. కుత్బుల్లాపూర్ గ్రామం పాత శివాలయం ప్రధాన అర్చకులు విజయ్ కుమార్ జోషి,ప్రవీణ్ కుమార్ జోషి, గ్రామస్తులు ఉల్ఫీ సత్తయ్య, బండి మహేందర్ గౌడ్, ఉల్పి వెంకటేష్, జిట్టా రామేశ్వర్ రెడ్డి, సుధాకర్ గౌడ్, శాతూరు మహేష్, ఊరడి మల్లికార్జున్, మహంకాళి మేస్త్రి, బోయిన సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ ఆశీస్సులు అందరిపై ఉండాలి





**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 27:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా 12వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ 2 శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయం లో స్వామి వారిని దర్శించడం జరిగింది. అనంతరం మహా శివరాత్రి సందర్భంగా స్థానిక డివిజన్ వాసులుఅభిషేక్, సంతోష్, చంద్రశేఖర్, నాగేశ్వరావు, వెంకటరత్నం,రామలింగం,అనిల్ కుమార్ వారి కుటుంబ సభ్యుల ఆద్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాన్ని అందించారు.ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ మహా శివరాత్రి సందర్భంగా ఉపవాస దీక్షను విరమించిన భక్తులకు,ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషమని తెలియజేస్తూ అన్నదాన నిర్వాహకులకుఅభినందనలు,శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ సీనియర్ నాయకులు అధ్యక్షులు సుబ్బారెడ్డి, వెంకటేష్,బట్ట మురళీ,గాలి శ్రీనివాస్, గోల్కొండ శ్రీను,లడ్డు,చందు,ఫేస్ 3 ప్రెసిడెంట్ సి. హెచ్. మహేష్,యువ నాయకులు,మహిళా నాయకులు,స్థానిక డివిజన్ ఆయా కాలనీ వాసులు, ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు